


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 13 ఫిబ్రవరి 2025 4 పేజీలు




# కోళ్ల రవాణా నిరోధానికి కట్టుదిట్టమైన చర్యలు



**సూర్య బోధన్**

ఆంధ్రప్రదేశ్ బర్డ్ ఫ్లూపై అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో కోళ్ల రవాణా నిరోధానికి అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న సాలూర, కంద కుర్తి వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. చెక్ పోస్టుల వద్ద పశుసంవర్ధక, పోలీసు శాఖలు కలిసి వాహనాలను తనిఖీ చేస్తున్నాయి. బయటి రాష్ట్రాల నుంచి జిల్లాలోకి కోళ్లతోపాటు ఎలాంటి జీవాలను రవాణా చేయకుండా వాహనాలను వెనక్కి పంపుతున్నారు.పశు సంవర్ధక శాఖ నుంచి ఆరుగురు సిబ్బంది చెక్ పోస్టుల వద్ద 24 గంటల పాటు విధులు నిర్వర్తిస్తున్నట్లు ఆ శాఖ జేడీ జగన్నాథచారి తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పదిహేనుకు పైగా ఫారాల్లో బర్డ్ ఫ్లూ వంటి వైరస్ లక్షణాలతో సుమారు 60 వేల వరకు బ్రాయిలర్, దేశీ రకం కోళ్లు మృత్యువాత పడ్డాయి. చనిపోయిన కోళ్ల నుంచి నమూనాలను సేకరించిన అధికారులు వారం క్రితం హైదరాబాద్ ల్యాబ్‌కు పంపించారు. ఇంతవరకు అది ఏ వైరస్ అనేది నిర్ధారణ కాలేదు. కోళ్ల ఫారాల్లో జీవ సంరక్షణ చర్యల ద్వారా కొంతవరకు వైరస్ అదుపు చేయవచ్చు అన్నారు.



## విద్యతో పాటు.....
# విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి


**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతుల సందర్భంగా నిర్వహించిన ఖేలో భారత్ బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా డా.విన య్ ధన్‌పాల్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా డా. వినయ్ ధన్‌పాల్ మాట్లాడుతు కళాశాల విద్యార్థు లు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా , శారీరక, మానసిన దృఢత్వం కోసం విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా ఖేలో భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందించదగ్గ విషయం అన్నారు. భారత దేశానికి స్వాతంత్రం కోసం ఎంతో మంది ప్రాణత్యాగం చేస్తే స్వాతంత్రం వచ్చాక జాతీయ వాదం కోసం ఈ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఘనత ఏబీవీపీకి దక్కుతుందన్నారు అలాంటి మహనీయులను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతులు నిర్వహించడానికే పరిమితం కాకుండా మహనీయులు చూపిన బాటలో వారి ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ఉక్కు నరాలు, ఇనుప ఖండరాలు, వజ్ర సంకల్పం కలిగిన యువతగా ఎదగాలి అన్నారు.అనంతరం వివిధ కళాశాల నుండి ఖేలో భారత్ లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి లావణ్ జీ, ఇందూర్ ప్రముఖ్ రెంజర్ల నరేష్ , విభాగ్ సంఘటన మంత్రి రాజ్ సాగర్, విభాగ్ కన్వీనర్ శశి తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్సీ కవితను కలిసిన మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ గౌడ్

**సూర్య లింగంపేట్** (వివరాలు 2లో)



# సదరం క్యాంపు సర్టిఫికెట్ ఇప్పించండి సార్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలోని బిబిపేట మండల కేంద్రనికి చెందిన నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా బీబీ పేట మండల కేంద్రానికి చెందిన కొమిరే నరేందర్ మాట్లాడుతూ సదరం క్యాంపు కు సంవత్స రం నుండి తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, కామారెడ్డి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో నిర్వహించే సదరం క్యాంపుకు గత సంవత్సరం నుండి పది సార్లు రావడం జరిగింది, నేను నడవలేని పరిస్థితిలో ఉన్నానని , సదరరం క్యాంపుకు వచ్చినప్పుడల్లా ఆటో ద్వారా రావడం జరుగుతుందని ,ఆటో ద్వారా వచ్చినప్పుడల్ల 1000 రూపా యలు ఖర్చు పెట్టుకుని రావడం జరుగుతుందని, స్లాట్ బుక్ చేసుకుని వస్తే కూడా ఓటిపి రావడంలేదని, లేదంటే సర్వే రావడం లేదని అనుకుంటూ పంపిస్తున్నారని సదరం క్యాంపుకు ఎన్నిసార్లు వచ్చిన నాకు మాత్రం న్యాయం జరగడం లేదని, సదరం క్యాంప్ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని కొమీరె నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి నాకు సదరం సర్టిఫికెట్ ఇప్పించగలరని బిబిపేట గ్రామానికి (మిగతా 2లో)

# జిల్లాలో 56,189 ఎకరాల కందిపంట
## - కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
### - జిల్లా మార్కెఫెడ్ మేనేజర్ మహేష్ కుమార్

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలో 56,189 ఎకరాలలో కంది పంట వేయడం జరిగిందని జిల్లా మార్కెఫెడ్ మేనేజర్ మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కంది పంటకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మార్క్ఫెడ్ తరపున రైతులకు మద్దతు ధర కింటాల్కు 7550/- మద్దతు ధర లభించడం కోసం 8 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. కేంద్రాలు మద్నూర్, జుక్కల్,పిట్లం, బిచ్కుంద,తడువాయి,, బొర్లం, గాంధారి, పద్మాజివాడిలో ఈ పంటకు రైతులు 12% తేమా ఉండేటట్లు ఎండబెట్టి ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోగలరని మేనేజర్ మహేష్ కుమార్ తెలిపారు.


## విలేఖరులు కావలెను
జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

**కామారెడ్డి జిల్లా**

• కామారెడ్డి రూరల్ • కామారెడ్డి టౌన్ • దోమకొండ • రామారెడ్డి, • సదాశివనగర్ • తాడ్వాయి • గాంధారి • రామారెడ్డి • నిజంసాగర్, • పిట్లం • పెద్దకోడాప్గల్ • నసురుల్లాబాద్ • బాన్సువాడ, • బాన్సువాడ టౌన్ • జుక్కల్ • మద్నూర్

**అర్హతలు:** 1. జర్నలిజంపై ఆసక్తి, 2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య
www.suryaa.com

ఆసక్తి గలవారు సంప్రదించగలరు
సెల్: 98499 24826, 94929 83400

# ఆపద మిత్ర వాలంటీర్లకు విజయవంతంగా కొనసాగుతున్న శిక్షణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**





విపత్తులు సంభవించిన సమయాల్లో వెనువెంటనే సహాయక చర్యలు చేపట్టేలా ఆపద మిత్ర వాలంటీర్లకు వివిధ అంశాలలో అందిస్తున్న శిక్షణ కార్యక్రమం విజయవంతంగా కొనసా గుతోంది. సుశిక్షితులైన ఎన్.డీ.ఆర్.ఎఫ్, అగ్నిమాపక, మత్స్య శాఖ అధికారులతో పాటు మాస్టర్ ట్రైనర్స్ ద్వారా విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొనే అంశాలపై ఆపదమిత్ర వాలంటీర్లకు శిక్షణ అందిస్తుండగా, వారు ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొంటున్నారు. జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద రఘునాథ చెరువులో బుధవారం వరదలు, నీటి ప్రమాద ఘటనలు జరిగినప్పుడు చేపట్టాల్సిన సహాయక చర్యలపై ఆపదమిత్రలకు ప్రయోగాత్మక శిక్షణ ద్వారా అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. రెస్క్యూ బోట్ ను ఎలా ఆపరేట్ చేయాలి, రెస్క్యూ రోప్, రెస్క్యూ ట్యూబ్, రెస్క్యూ గార్డ్, ఫ్లోటర్ తదితర వాటిని ఎలా వినియోగించాలి అనే అంశాలను హైదరాబాద్ లోని మణికొండ కు చెందిన నోబుల్ లైఫ్ సేవింగ్ సొసైటీకి చెందిన మాస్టర్ ట్రైనర్ మహేష్, వినోద్, అనితా పటేల్ లు స్వయంగా చేసి చూపిస్తూ, ఆపదమిత్ర కార్యకర్తలతో చేయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రకృతిపరంగా, మానవ తప్పిదాల వల్ల విపత్తులు సంభవించిన సందర్భాల్లో ఆపదమిత్ర కార్యకర్తలు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టే విధంగా వారిని అన్ని విధాలుగా సన్నద్ధం చేయడం జరుగుతోందని అన్నారు. అగ్ని ప్రమాదాలు, భూకంపాలు, వరదలు, నీటి ప్రమాదాలు, భారీ జన సందోహం సమయాల్లో తొక్కిసలాట నివారణ, అత్యవసర పరిస్థితుల్లో అందించాల్సిన సేవలు తదితర అంశాలపై మూడు దశల్లో 22 రోజుల పాటు ఆపద మిత్రలకు శిక్షణ అందించడం జరుగుతోందన్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి పది వేల రూపాయల విలువ చేసే విపత్తు సహాయ పరికరాలు అందించడంతో పాటు గుర్తింపు కార్డులు, బీమా సదుపాయాన్ని వర్తింపజేస్తామని అన్నారు. ఈ నెల 22వ తేదీ వరకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి టి.పరమేశ్వర్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఏ.విక్రమ్, కలెక్టరేట్ లోని విపత్తుల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు తదితరులు శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## నహీంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి,ఫిబ్రవరి 12 కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్‌నహీం జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రావణ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ , మాజీ ఎంపిటిసి చంద్రాగౌడ్, మాజీ కౌన్సిలర్లు కన్నయ్య, ప్రసన్న,మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నౌసిలాల్ లు ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులతో కలిసి గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మహా రాజ్ జేయంతికి సెలవు ప్రకటించాలి

**సూర్య మోపాల్**

ఈ నెల 15 న సంత్ సేవాలాల్ మహారాజ్ జేయంతి సందర్భంగా ప్రభుత్వం సాధారణ సెలవు ప్రకటించాలని బహుజనా టీచర్స్ పెడ రేషన్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు నగరంలో నిర్వహించిన జిల్లా ముఖ్య కార్య వర్గ సమావేశానికి అయన హాజరై మాట్లాడారు. జిల్లా అధ్యక్ష కార్యదర్సులు స్వామి నాయక్ సాయిలు సయ్యద్ యూసుఫ్, ప్రకాష్, సాగర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు ప్రతినిధులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రంలో నిర్వహించిన కుల గణన సర్వేలో మున్నూరు కాపులకు అన్యాయం జరిగిందని నిరసిస్తూ బుధవారం తలపెట్టిన మున్నూరు కాపుల సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతారనే ముందస్తు సమాచారం మేరకు మండలంలోని రామేశ్వరపల్లె మున్నూరు కాపు ప్రతినిధులను బుధవారం తెల్లవారుజామున పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు ప్రతినిధులు మాట్లాడుతూ తమను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని, అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని త్వరలో పెద్ద ఎత్తున హైదరాబాద్లో బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో సంఘ ప్రతినిధులు కోప్పుల రమేష్, కేతి బాల్‌రాజు,కేతి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## నేడు మండలంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే పర్యటన

**సూర్య రాజంపేట**

ఎల్లారెడ్డి నియోజకవర్గం రాజంపేట మండలంలోని పలు గ్రామాలలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ నేడు పర్యటించనున్నట్లు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ రాజంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించి, ఓదార్చడం జరుగుతుందని తెలిపారు.

## సాయిబాబా టెంపుల్ లో అన్నదాన కార్యక్రమం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని సాయిబాబా టెంపుల్ లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వస్తు రూపంలో సహాయం అందిస్తున్న దాతలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ,ఆలయ కమిటీ సభ్యులు సుభాష్ రెడ్డి, చిన్న సిద్ధరాములు ,ముత్యపు శ్రీనివాస్ ,రాజిరెడ్డి ,పూజారి గౌరీనాథ్ శర్మలు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఎదుట ముగ్గురి బైండ్ ఓవర్

**సూర్య- నవీపేట్**



పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపూర్ శివారు గుట్టనుండి గత కొన్ని రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను మళ్లీ అక్రమ మొరం తరలించకుండా ఉండేందుకు బుధవారం రోజున తహసిల్దార్ వెంకటరమణ ముందర బైండ్ ఓవర్ చేయడం జరిగిందని ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరము, ఇసుక తరలించడం చట్టరీత్య నేరం కాబట్టి అలా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## క్రమశిక్షణతోనే వ్యక్తిత్వ వికాసం

**- డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే విజయ్ కుమార్**

**సూర్య కామారెడ్డి టౌన్**



స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల,కామారెడ్డి లో బుధవారం రోజునఅడవి లింగాల, ఎల్లారెడ్డి కి చెందిన వ్యక్తిత్వ వికాస నిపుణులు జి.వాయునందన్ రెడ్డి 'వ్యక్తిత్వ వికాసం- సమాహారం' మెటీరియల్ ను కళాశాల గ్రంధాలయానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలిగినప్పుడే వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి చెందుతుందని, పట్టుదలతో చదివినప్పుడే తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తారని, ప్రతి విషయాన్ని సకారాత్మకంగా ఆలోచించినప్పుడే రాణిస్తారని, జీవితంలో అనుకున్నది సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల పెంచుకోవాలని లేనిచో సామాన్యులుగా మిగిలిపోతారని తెలిపారు.గ్రంథ పాలకులు డాక్టర్. దినకర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో వివిధ జర్నల్స్,మ్యాగజైన్ తో పాటు వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, మెటీరియల్స్ అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు వినియోగించుకొని ఉన్నత స్థానాలు పొందాలని కోరినారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ సమన్వయకర్త డాక్టర్. విశ్వప్రసాద్, ఇంచార్జ్ పిడి డాక్టర్ జి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాప్‌లను తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను బుధవారం మండల వ్యవసాయ అధికారి శృతి తనిఖీ చేశారు. షాపులలో ధరల పట్టిక, ఎరువుల నిలువలను సూచించే బోర్డులను పరిశీలించారు. వివిధ రకాల ఉత్పత్తుల డబ్బాలకు లేబల్స్ అతికించారెమోనని వాటిని చెక్ చేశారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శృతి మాట్లాడుతూ.. రైతులకు విక్రయిస్తున్న మందుల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయాలని రైతుకు కచ్చితంగా రసీదులు ఇవ్వాలని తెలిపారు. నకిలీ విత్తనాలు, గడువు ముగిసిన మందులను రైతులకు విక్రహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సదరం క్యాంపు సర్టిఫికెట్ ఇప్పించండి సార్

(మొదటి పేజి తరువాయి)

చెందిన కొమిరే నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. నా పరిస్థితి గోరంగా ఉంది నాకు తండ్రి లేదు, తండ్రి మరణించాడని, అమ్మనే దగ్గరుండి చూసుకుంటుందని , సదరం క్యాంపుకు రావాలంటే నరకం కనిపిస్తుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే న్యాయం చేయగలరని కోరారు.

## మాజీ జడ్పీటిసి ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ఆస్ట్రేలియా పర్యటన దిగ్విజయంగా ముగించుకొని వచ్చిన సందర్భంగా రామారెడ్డి మండలం గోకుల్ తండా గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు లింబాద్రి నాయక్ గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు బాలు నాయక్ మాజీ పంచాయతీ సభ్యుడు భారత్ కిసాన్ సంగ్ గ్రామ అధ్యక్షుడు హరిచంద్ర నాయక్ కలిసి ఆయన నివాసానికి వెళ్లి శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని విదేశీ పర్యటన చేయాలని ఆకాంక్షించారు.

## స్నానానికి వెళ్లి గోదావరిలో ఒకరి గల్లంతు

**సూర్య రెంజల్ :**

పుణ్యస్నానం ఆచరించడానికి వచ్చి గోదావరిలో గల్లంతయినట్లు పోలీసులు తెలిపారు. కథనం మేరకు రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నదికి స్నానం ఆచరించడానికి వచ్చిన కోటగిరి మండలానికి చెందిన సాయిబాబా (35) అనే వ్యక్తి గల్లంతయినట్లు పోలీసులు తెలిపారు. గల్లంతైన వ్యక్తితో మరో వ్యక్తి మక్కయ్య అనే వ్యక్తి వచ్చి స్నానమాచరించి బయటకు వచ్చినప్పటికీ, సాయిబాబా బయటకు రాకపోవడంతో గల్లంతయినట్టు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని గోదావరిలో గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## రేషన్ బియ్యాం పట్టివేత

**సూర్య కమ్మర్ పల్లి**



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు పంచే ప్రభుత్వ బియ్యాన్ని కొండపల్లి లక్ష్మణ్ దళారీ ఇంటి వద్ద సుమారుగా 5.20 క్వింటాల్ బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. ఈ బియ్యాన్ని గ్రామ ప్రజల నుండి తక్కువ పైసలకు కొనుగోలు చేసి ఎక్కువ మొత్తంలో జమ చేసి పెద్ద మొత్తంలో వేరే రాష్ట్రానికి విక్రయించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి ఆర్ఐ శరత్ మరియు పోలీస్ అధికారి అనిల్ రెడ్డి సిబ్బంది కలిసి దళారి దగ్గర ఉన్న బియ్యాన్ని సీజ్ చేసి పంచనామ నిర్వహించి భద్రత నిమిత్తం కొరకు స్థానిక వెంకటేశ్వర రైస్ మిల్ తరలించడం జరిగింది.

## మున్సిపల్ పరిధిలోని అడ్లూరు గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలో అడ్లూరు గ్రామంలో తెలంగాణ పశుగాణభివృద్ధి సంస్థ నిజామాబాదు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ రవికిరణ్ మాట్లాడుతూ రైతులు అందరూ ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆవులు గేదెలు ఏవైనా కట్టనిచో వాటిని పరీక్షించి గర్భకోశ వ్యాధులకు తగిన చికిత్స అందించడం జరిగింది మరియు లింగ నిర్ధారిత వీర్యము గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ లింగ నిర్ధారిత వీర్యము వాడడం వలన 90% ఆడదూడలు మాత్రమే జన్మిస్తాయని తెలిపారు దీనికిగాను రైతు వాటా 250 రూపాయలు చెల్లించాలని తెలిపారు. ఒకే పశువుకు వరుసగా రెండు ఎదలలో లింగ నిర్ధారిత వీర్యము వాడిన చూలు కట్టకపోతే రైతు వాటా 500 రూపాయలు రైతు అకౌంట్ కు వాపస్ ఇవ్వబడును. ఈ శిబిరంలో దాదాపు 79 గేదెలు చికిత్స చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో , కామారెడ్డి పశు వైద్యాధికారి డాక్టర్ రవికిరణ్ , మరియు, రామారెడ్డి డాక్టర్ రాంచందర్ DLDA సూపర్వైజర్ కృష్ణ , VA మోహిన్, రావు , సెక్రెటరీ ప్రసాద్ , గోపాల మిత్రులుబాలయ్య , శ్రీనివాస్ , బాబాగౌడ్ ,మహిపాల్ రెడ్డి మరియు ,రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కబడ్డీ ప్రాబుల్స్‌కు ఎంపికయినా జిల్లా క్రీడాకారులు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**





ఇటీవల హైదరాబాదులో జరిగిన 71 వ మహిళల ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ ఛాంపియన్షిప్‌లో నిజాంబాద్ జిల్లా జట్టుకు చెందిన క్రీడాకారిణి గోదావరి నేషనల్ టీం ప్రాబబుల్స్‌లో సెలక్షన్ కావడం జరిగిందని, మరియు పురుషుల విభాగంలో ఇటీవల ఆదిలాబాద్‌లో జరిగిన 71 వ ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ చాంపియన్షిప్‌లో చక్కని ప్రతిభ కనబరిచిన సుశాంత్, శ్రీనాథ్‌లకు నిజాంబాద్ జిల్లా జట్టు క్రీడాకారులకు జాతీయస్థాయి ప్రాబబుల్స్ స్థానం దక్కింది. ఈరోజు నుండి హైదరాబాదులో జరిగే నేషనల్ కోచింగ్ క్యాంపు లోపాల్గొన్నారు. జాతీయ జట్టుకు ఎంపికయినా క్రీడాకారులను నిజామాబాద్ జిల్లా కబడ్డి అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏ.లింగయ్య, కె. గంగాధర్ రెడ్డి అభినందించారు. నిజాంబాద్ జిల్లా క్రీడాకారులను మరియు జాతీయస్థాయిలో ఎంపిక కావడానికి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ నిరంతరము కోచింగ్ క్యాంపులను నిర్వహిస్తూ కబడ్డీ అభివృద్ధి ఏ ధ్యేయంగా పనిచేస్తున్న టువంటి అధ్యక్ష కార్యదర్శులను నిజాం బాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సుబ్బారావు,శ్రావణ్ రెడ్డి,బొబ్బిలి నరసయ్య, రాజేందర్, రాజ్ కుమార్, హరిచరణ్, బాదుగుణ గంగారెడ్డి, చామకురా గంగా రెడ్డి సీనియర్ జాతీయ క్రీడాకారులు అభి. నందించారు. ఇటీవల నూతనంగా ఎన్ని కైన ప్రధాన ప్రధాన కార్యదర్శి గంగాధర్ కబడ్డీకి వాన్నె తెచ్చారని గ్రామీణ పేద కబడ్డి క్రీడాకారులను ఇటు ఆర్థికంగాను, నిరంతరము శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి వారి యొక్క భవిష్యత్తుకు బాటవేస్తున్నటువంటి కే.గంగాధర్ రెడ్డి ను రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కాసాని వీరేశం, మహేందర్ రెడ్డి, రాష్ట్ర కబడ్డీ సంఘ బాధ్యులు, వ్యాయు ఉపాధ్యాయులు, క్రీడ అభిమానులు కొనియాడారు.

# ఎస్సీ వర్గీకరణ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**- కాట్రియాల ప్రభు**

**సూర్య కామారెడ్డి టౌన్**



76 ఏళ్ల స్వాతంత్రంలో ఎస్సీ దళిత కుటుంబాలు ఆనాడు స్వాతంత్ర ఉద్యమంలో అనేకమంది అమరులైనారు తెలంగాణ ఉద్యమంలో ఎస్సీ బడుగు బలహీనవర్గాలు ముందు వరసలో ఉండి తెలంగాణ రావడానికి అనేక పోరాటాలు ఉద్యమాలు అక్రమ అరెస్టులు కూడా లెక్కచేయకుండా చాలామంది మాదిగ బిడ్డలు పోరాటంలో వీర మరణం పొందినారు. ఇప్పటికీ కేసులు కూడా తిరుగుతున్నారు 30 ఏళ్ల నుండి మందకృష్ణ మాదిగ పోరాట పటిమతో ఎస్సీ వర్గీకరణ కోసం అనేక ఉద్యమాలు ఊరు వాడలు తిరిగి ప్రజలను చైతన్యవంతులుగా చేసి అలాగే ఏబిసిడి వర్గీకరణ కోసం భౌతిక దాడులు అవమానాలు ఎదుర్కొన్నారు. ఇలా ఉద్యమాలు చేస్తూనే వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక మైనారిటీ అమ్మాయికి గుండెకు హోలు పడింది అని డాక్టర్లు నిర్ధారించడంతో డబ్బులు ఖర్చు పెట్టలేని ఆ బీద కుటుంబం మందకృష్ణ మాదిగ దగ్గరికి వెళ్లి వారి గోడు విన్నవించడం జరిగింది. అప్పుడే ఆ అమ్మాయిని కృష్ణ మాదిగ చేతుల మీద ఎత్తుకొని ట్యాంక్ బండ్ పైన పాదయాత్ర చేసుకుంటూ వెళ్తే చాలామంది బాధితులు అతని వెనుక ఆ సమయంలో గుండె బాధితులుతో అష్టదిగ్బంధం చేయడం జరిగింది అప్పుడు ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ కింద అమ్మాయికి ఆపరేషన్ చేయిస్తానని మాటనివ్వడం జరిగింది వేలాది గుండె జబ్బులు ఉన్నరని వారితో చెప్పడంతో అప్పుడే ఆరోగ్యశ్రీని సాధించిన ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ అలాగే వికలాంగ పెన్షన్లు గానీ 108 ఇవన్నీ సాధించిన ఘనత జాతి ఉద్యమాలతో పాటు సామాజిక ఉద్యమాలు చేసినందుకుగాను మందకృష్ణ మాదిగ గారికి ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ను ఇచ్చి సత్కరించడం జరిగింది.అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఎస్సీ వర్గీకరణ ఆమోదం తెలిపినందుకుగాను 59 ఉపకులాలకు న్యాయం అయ్యే విధంగా గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతున్నాము. భవిష్యత్తులో ఎలాంటి హక్కులనైనా సాధించవచ్చు అని ఇది ఒక ఉదాహరణ. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కాట్రియాల ప్రభు, ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు కందారపు రాజనర్సు నాయకులు సంతోష్, శేకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థినీ అభినందించిన మండల విద్యాధికారి

**సూర్య ఇందూర్**



ఈనెల 13 నుండి 16 వరకు డిస్టిక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, శంబాజీ నగర్, మహారాష్ట్రలో జరుగుతున్న 68వ జాతీయ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండర్-14 పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లి కొండ విద్యార్థిని చిక్కాల శ్రీ వర్షిని పాల్గొంటున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ పోటీలకు ఎంపికైన పాఠశాల విద్యార్థిని లిచిక్కాల శ్రీ వర్షినిలి నీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు జక్రాన్ పల్లి మండల విద్యాధికారి ఎం శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల మెదక్ జిల్లాలో జరిగిన రాష్ట్ర పోటీలలో జిల్లా జట్టును మొదటి స్థానంలో నిలవడానికి కీలకపాత్ర పోషించి జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ జాతీయ పోటీలలో రాష్ట్ర జట్టు ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేయాలి అన్నారు. పాఠశాల విద్యార్థులు రాష్ట్ర జాతీయ పోటీలను రాణిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునీత, కృష్ణ, మాలతి, మరియు ఓ ఎస్ శేఖర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యుత్ ఎంప్లాయిస్ ఉత్సవాలు

**సూర్య- బిక్కనూర్**




విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ 1104 ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ 1104 ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,బాలరాజు,ఆంజనేయులు,లక్ష్మణ్ విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

## నేరాలు జరగకుండా సీసీ కెమెరాల ఏర్పాటు

**- ఎస్సై దేవన్ పల్లి**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోనిదేవునిపల్లి పీఎస్ పరిధిలోని గుమాస్తా కాలనీ యందు కాలనీవాసులతో మరియు వ్యాపార వ్యక్తులతో కమ్యూనిటీతో సమావేశం నిర్వహించి సీసీ కెమెరాలు యొక్క ప్రాముఖ్యతను మరియు నేరాలు అదుపులో ఉండడానికి చేయవలసిన పనులను వివరంగా చెప్పడం జరిగిందని దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు. సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో దీనిలో భాగంగా కాలనీవాసులు,వ్యాపారస్తులు ఉత్సాహంతో ముందుకు వచ్చి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటుకై లక్ష రూపాయలను ఇవ్వడం జరిగింది. ఈ విషయమై ఉత్సాహంతో ముందుకు వచ్చిన గుమస్తా కాలనీ వాసులను మరియు వ్యాపారస్తులను ఏఎస్పి చైతన్య రెడ్డి వారిని అభినందించారు.అదేవిధంగా దేవునిపల్లి పిఎస్ పరిధిలోని మిగతా గ్రామాల్లో ప్రజలు, వార్డు ప్రజలు తమ తమ కాలనీ క్షేమం కొరకు CC కెమెరాలు ఏర్పాటు కోసం ముందుకు రావాలని దేవునిపల్లి ఎస్సై రాజు పిలుపునిచ్చారు.

## నేడు రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

**సూర్య- బిక్కనూర్**



జెడ్ పి టి సి, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నేడు గురువారం మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి చెప్పారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న 14 ఎంపీటీసీలు, జడ్పిటిసి స్థానానికిగాను 67 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, అలాగే ఓటర్ జాబితా పై రాజకీయ పార్టీల నాయకుల అభిప్రాయాలను తెలుసుకోవడం జరుగుతుందని, అన్ని రాజకీయ పార్టీల నాయకులు సమావేశానికి సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## శ్రీ గురుదత్త జ్ఞానపీఠం ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**సూర్య కామారెడ్డి**




కామారెడ్డి పట్టణంలోని స్థానిక దేవునిపల్లిలో గల గాయత్రి నగర్లో శ్రీ గురుదత్త జ్ఞానపీఠం ఆధ్వర్యంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు దత్త పీఠాధిపతి శ్రీ మధు స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. గురుదత్త జ్ఞానపీఠంలో బుధవారం రోజున అనగా దేవి వ్రతం, దత్త హోమం, స్వామివారి అబిషేకం, అన్నదానం, గురు చరిత్ర పారాయణం, దత్త సంగం స్వాముల భజన కార్యక్రమం నామ సంకీర్తనలు జరిపినట్లు దత్త పీఠాధిపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దత్తాలయం అధ్యక్షులు ఏ చిన్న పోశయ్య, మాజీ అధ్యక్షులు చిన్న నరసింహులు, సభ్యులు శ్రీరామ్, గంగయ్య, ఎస్ రాములు, ఎస్ పెద్ద సాయిలు, చిన్న నల్ల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి చెరువులో పడి యువకుడి మృతి

**సూర్య- బిక్కనూర్**



చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన చెట్లపల్లి రాజశేఖర్ (33) అనే యువకుడు ఈనెల పదవ తేదీ సోమవారం చేపలు పట్టడానికి వెళ్తున్నానని చెప్పి ఇంట్లోంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల ఇళ్లలో ఎక్కడ గాలించిన ఆచూకీ లభ్యం కాలేదు. కాగా బుధవారం కుటుంబ సభ్యులు స్థానిక బొబ్బిలి చెరువు వద్ద గాలిస్తుండగా మృతుడి చెప్పులు, సెల్ ఫోన్ చెరువు కట్టపై ఉండడంతో చెరువు ప్రాంతంలో గాలించారు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ తునికి వేణు స్థానికుల సహాయంతో చెరువు చుట్టుపక్కల ప్రాంతంలో వెతుకగా కుళ్లిపోయిన శవం లభించింది. వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పంచనామ నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## పి సి సి అధ్యక్షుణ్ణి కలిసిన అర్ టీ ఏ సభ్యుడు

**సూర్య ఇందూర్**



నేడు పి.సి.సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను ఆర్. టి. ఏ. మెంబర్ అయిన రాజ నరేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా శాలువా కప్పి కలవడం జరిగినది. ఈ సందర్భంగా ఆర్. టీ. ఏ. సేవలు ప్రజలకు అందేలా చూడాలని మహేష్ కుమార్ గౌడ్ చెప్పడం జరిగిందని అయన తెలిపరు. అందరికి అందుబాటులో ఉండి పార్టీ కోసం పని చేస్తానని నరేందర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్, మరియు మాజీ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, మరియు మాజీ నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రీతం, తదితరులతో కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## రోడ్డు ప్రమాదాల నివారణకై జరిగిన ప్రదేశాలను పరిశీలించిన ఎఎస్పీ

**సూర్య కామారెడ్డి టౌన్**



కామా రెడ్డి పట్టణంలోని దేవునిపల్లి పిఎస్ పరిధిలోని గత సంవత్సరం నుండి ఇప్పటివరకు జరిగిన రోడ్డు ప్రమాదాలు గురించి జరిగిన ప్రదేశాలను పరిశీలించడం జరిగిందని దీని విషయమై కామారెడ్డి ఎఎస్పీ బీ చైతన్య రెడ్డి, కామారెడ్డి రూరల్ సీఐ రామన్, దేవునిపల్లి రాజులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు జరుగుచున్న హాట్స్పాట్లను గుర్తించి వాటిని నివారించుటకై తగు సూచనలు చేయడం జరిగింది. ఇక మందు ఈ ప్రదేశాలలో ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆమె వెంట కామారెడ్డి రూరల్ సీఐ రామన్, ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదినం సందర్భంగా...

## - ఈ నెల 15వ తేదీన తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం...
## - షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి రక్తదాతకు హెల్మెట్..

**సూర్య కామారెడ్డి**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదినం సందర్భంగా ఈ నెల 15 వ తేదీ శనివారం రోజున ఉదయం 9 గంటల నుండి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని క్లాసిక్ గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్కే డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ బాలు మాట్లాడుతూ మహమ్మద్ అలీ షబ్బీర్ తన జన్మదినం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తాన్ని అందించాలనే మహోన్నతమైన సంకల్పంతో 2023లో 186 యూనిట్లను, 2024లో 336 యూనిట్ల ను అందించడం జరిగిందని,ఈ సంవత్సరం 500 ల యూనిట్ల రక్తాన్ని సేకరించడం కోసం ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని అన్నారు,రక్తదానం చేసిన ప్రతి రక్తదాతకు హెల్మెట్ ను,ప్రశంస పత్రాన్ని అందజేయడం జరుగుతుందని రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 కు సంప్రదించాలని అన్నారు.రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను,రక్తదానానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలను జిల్లా కేంద్రంలోని ఆర్కే డిగ్రీ , పీజీ కళాశాల,స్పూర్తి డిగ్రీ కళాశాల, తెలంగాణ గిరిజన బాలుర డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,ఉపాధ్యక్షులు గంప ప్రసాద్,సభ్యులు అంజల్ రెడ్డి లు పాల్గొనడం జరిగింది.

# పసుపు పంట తవ్వకంలో - రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు

**సూర్య మోపాల్,**

పసుపు పంట తవ్వక కాలం సమీపిస్తున్న నేపథ్యంలో, రైతులు దిగుబడిని మెరుగుపరుచుకోవడానికి కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. పసుపు నాణ్యతను పెంచుకోవడంతో పాటు మార్కెట్‌లో మంచి ధర పొందేందుకు ఈ జాగ్రత్తలు సహాయపడతాయని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు.



**తవ్వకానికి సరైన సమయం:**
పసుపు మొక్కలు పూర్తిగా పెరిగి, ఆకులు పసుపు రంగులోకి మారినప్పుడు తవ్వకానికి సిద్ధం కావాలి. సాధారణంగా, పసుపు పంట 7-9 నెలల వ్యవధిలో కోతకు అనుకూలంగా మారుతుంది. తవ్వకానికి 15-20 రోజుల ముందు పొలాల్లో నీటిని ఆపివేయడం మంచిది, తద్వారా రైజోమ్స్ తక్కువ తేమతో సులభంగా తవ్వేందుకు అవకాశం ఉంటుంది.



**తవ్వక పద్ధతులు:**
పసుపు తవ్వకాన్ని చేత్తో లేదా యంత్రాల సహాయంతో చేయవచ్చు.

**చేత్తో తవ్వడం:**
చిన్న పొలాల్లో కప్పల (కుదవలు) ఉపయోగించి చేత్తో తవ్వడం ప్రయోజనకరం.

**యంత్రాలతో తవ్వడం:**
పెద్ద ఎకరాల్లో వ్యవసాయ యంత్రాలను ఉపయోగించి సమర్థవంతంగా పంటను సేకరించవచ్చు. ట్రాక్టర్-అటాచ్డ్ డిగ్గర్ లేదా స్పెషల్ హార్వెస్టింగ్ యంత్రాలు ఈ పని కోసం ఉపయోగించవచ్చు.

**తవ్విన తర్వాత చేసే పనులు:**
తవ్విన పసుపును సూర్యరశ్మికి నేరుగా గురి కాకుండా నీడలో ఆరబెట్టడం ఉత్తమం. మంచి నాణ్యత కోసం పసుపును నీటితో కడిగి, 2-3 రోజులు నీటిలో నానబెట్టి, చర్మాన్ని తొలగించాలి. ఆపై 10-15 రోజులు సరిగా ఎండబెట్టి నిల్వ చేసుకోవాలి.

**నిల్వ , మార్కెటింగ్:**
పసుపును తేమ లేని ప్రదేశంలో నిల్వ చేయడం అత్యంత కీలకం. మార్కెట్ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని, సరైన సమయంలో అమ్మడం ద్వారా మంచి లాభాలు పొందవచ్చు. వ్యవసాయ నిపుణులు సూచన: "రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుంటే, అధిక దిగుబడితో పాటు అధిక లాభాలను కూడా పొందవచ్చు. తవ్వక సమయంలో చిన్న అప్రమత్తత, భవిష్యత్తులో మంచి ఫలితాలను ఇస్తుంది" అని నిపుణులు తెలిపారు.



## ఓపిఎస్ ఇచ్చేవరకు ఉద్యమాలు ఆగవు

**-మార్చి 2 న చలో యుద్ధభేరి విజయవంతం చేయండి**
**-జిల్లా అధ్యక్షులు కుంట ఎల్లారెడ్డి**

**సూర్య, లింగంపేట్**




యుపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ ఇచ్చేంతవరకు ఉద్యమాలు ఆగవని టిఎస్ సిపిఎస్ఈయు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి అన్నారు .ఆయన బుధవారం రాష్ట్రశాఖ పిలుపు మేరకు లింగంపేట్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి షౌకత్ అలీ చేతుల మీదగా యుద్ధభేరి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన యుపిఎస్ విధానానికి వ్యతిరేకంగా మార్చి రెండున హైదరాబాద్ ధర్నా చౌక్‌లో ఉద్యోగ,ఉపాధ్యాయులతో యుద్ధభేరి ధర్నా నిర్వహిస్తామన్నారు.మహారాష్ట్ర,ఒడిశా ముఖ్య మంత్రులు ఏప్రిల్ 1 ఓపిఎస్ ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నమన్నారు. యుద్ధభేరి ధర్నాకు ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం తెస్తున్న యుపిఎస్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్, రాము,రవి,శ్రీనివాస్ గౌడ్,శ్రీకాంత్,రవిబాబు, రాజ్ కుమార్,మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారున్ని కలిసిన తిప్పాపూర్ గ్రామస్తులు


**సూర్య- బిక్కనూర్**

మండలంలోని తిప్పాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, గ్రామం గుండా రోడ్డు వెడల్పు అవుతున్నందున గ్రామంలో సెంట్రల్ లైటింగ్, డివైడర్స్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల కోడ్ ఉన్నందున తాను ఇప్పుడు ఏమి చెప్పలేనని, ఎన్నికల తరువాత మాట్లాడుతానని షబ్బీర్ అలీ చెప్పారు. షబ్బీర్ అలీ ని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి,వీడీసీ ప్రెసిడెంట్ కొండా సిద్దరాములు, గ్రామ మాజీ సర్పంచ్ స్వామి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తాటిపల్లి ధర్మయ్య, యూత్ ప్రెసిడెంట్ ఇల్లిందల కిషన్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కస్తూరి మహేష్, మాజీ ఎంపీటీసీ కుర్ల సిదయ్య, గాండ్ల శ్రీనివాస్, డొంకని రత్నయ్య, గంపల కమలాకర్, శామర్తి జీవన్, నారిగాళ్ల రాజు లు పాల్గొన్నారు



## ఎమ్మెల్సీ కవితను కలిసిన మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్

**సూర్య, లింగంపేట్**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసా రు.బుధవారం హైదరబాద్ లోని కవిత నివాసంలో కలిసి ఆమెకు బొకెను అందజేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆమె వారికి సూచించారు.ప్రతి కార్యకర్త పార్టీకి కష్టపడి పనిచేసే విధంగా నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.వీరి వెంట కామారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎదురుగట్ల సంపత్ గౌడ్,గాంధారి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యంరావు,నాగిరెడ్డిపేట్ మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు అశోక్ రెడ్డిలు ఉన్నారు.

## ఘనంగా సంత్ రవిదాస్ వేడుకలు

**సూర్య ముప్కాల్**



మోచిల ఆరాధ్య దైవం శ్రీ గురు సంత్ రవిదాస్ 648 జయంతి వేడుకలను ముప్కాల్ మోచి సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహి చారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు ఓటర్ కార్ రమేష్ మాట్లాడుతూ సంత్ రవిదాస్ భక్తి ఉద్యమాన్ని, సమరసత భావాన్ని ప్రజలకు చాటి చెప్పిన విధానాన్ని వివరించా రు. సమాజ శ్రేయస్సు కోసం పరితపించిన గొప్ప మేధావి సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ అని గుర్తుచేశారు. ఆయన సూచించిన మార్గం అందరికీ అనుసరణీయమని అన్నారు. చర్మకార కులంలో పుట్టిన వజ్రంగా సంత్ రవిదాస్‌ను అభివర్ణించారు. మానవతా సుగంధాన్ని విరజిమ్మే కవితోద్యమం ఆయన సొంతమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ స్నేహభావంతో మెలగాలని, మనుషులంతా ఒక్కటేనన్న సమానత్వ సందేశాన్ని 14వ శతాబ్దంలోనే ఇచ్చిన సంత్ రవిదాస్ గొప్ప మహానుభావుడని కొనియాడా రు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సైతం సంత్ రవిదాస్‌ను అనుసరించినట్టు గత చరిత్ర తెలియజేస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పోశెట్టి, కిరణ్ కుమార్, గంగారాం, దిలీప్, ప్రవీణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు..

## జేఈఈ మెయిన్ ఫలితాలలో
## నిజాంబాద్ నారాయణ విద్యార్థినికి జిల్లా ఫస్ట్ ర్యాంక్

**సూర్య ఇందూర్**



నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ సెషన్ వన్ 2025 ఫలితాలలో నిజాంబాద్ నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థిని పంచ మహల్కర్ రియా 99.83 పర్సంటైల్ సాధించి నిజాబాద్ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని కళాశాల ఏజీఎం కుంట లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కూడా మా కళాశాల విద్యార్థి మర్రి హర్ష 99.62% సాధించి జిల్లా మొదటి స్థానంలో నిలిచాడని అదేవిధంగా గత సంవత్సరం అన్వేష్, మర్రి హర్ష ఇద్దరికీ ఐఐటి వారణాసి , ఐఐటి కాన్పూర్ లలో సీటు సాధించారని అదేవిధంగా ఇద్దరు విద్యార్థులు ఎన్ఐటి లలో సీటు సాధించారని అట్లాగే జేఈఈ మెయిన్ సెషన్ వన్ లో ఈ సంవత్సరం కూడా నిజాంబాద్ జిల్లా మొదటి స్థానంలో నిలవడం చాలా ఆనందనియమని , దీనికి విద్యార్థులు తల్లిదండ్రులు అట్లాగే మా కళాశాల ఐఐటి బృందము అందరి యొక్క కృషి వలన ఈ విజయం సాధ్యమైందని ఈ సందర్భంగా కళాశాల సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవి గౌడ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మేదరి శేఖర్, కోర్ డీన్ యు వి ప్రసాద్ జీయం కే.శ్రీనివాస్ రావు పాల్గొన్నారు